ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.08.2026 సమయం: 10.00 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశవ్యాప్తంగా ఈరోజు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఢిల్లీలోని ఎర్రకోటపై మువ్వెన్నల జెండాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారు.
2. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
3. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించే లక్ష్యంతో సాగుతున్న క్రమంలో దేశం అనేక సంక్షోభాలను విజయవంతంగా ఎదుర్కొందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
4. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలందరికీ ఉపరాష్ట్రపతి, లోక్ సభ స్పీకర్, కేంద్ర హోంమంత్రి, రక్షణ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.
5. భారత్, శ్రీలంక మధ్య రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా మొదటి టెస్ట్ మ్యాచ్ ఈరోజు గాలే ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ప్రారంభమైంది.

-----------------------------

**PM - INDEPENDENCE DAY**

దేశం ఈరోజు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నేతృత్వం వహించారు. మొదటిసారిగా ఎర్రకోట వద్ద వందేమాతర గీతాన్ని ఆలపించారు. అనంతరం, ప్రధానమంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణతో పాటు 21 తుపాకులతో వందన సమర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రకోట నుంచి జాతిని

ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా ఎర్రకోట నుంచి **వందేమాతరం** మారుమోగుతోందని అన్నారు.

**Byte - Narendra Modi**

భారత్ ప్రపంచంలోనే ఒక ప్రధాన, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే పెద్ద లక్ష్యాన్ని భారత్ నిర్దేశించుకుందని తెలిపారు.

**Byte - Narendra Modi**

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించే లక్ష్యంతో సాగుతున్న క్రమంలో దేశం అనేక సంక్షోభాలను విజయవంతంగా ఎదుర్కొందని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. కోవిడ్-19 మహమ్మారి, ఉక్రెయిన్, పశ్చిమాసియాలో చెలరేగిన ఘర్షణలు సృష్టించిన సవాళ్లను గుర్తు చేశారు. ఈ సంక్షోభాల సమయంలో వ్యాక్సిన్‌లు, ఇంధనం, గ్యాస్, డీజిల్, ఎరువుల కొరత ఏర్పడుతుందంటూ ప్రజల్లో భయాలు సృష్టించేందుకు అనేక వదంతులు ప్రచారం చేశారని చెప్పారు. నేడు దేశంలో గ్యాస్, పెట్రోల్, యూరియా నిల్వలు సరిపడ ఉన్నాయని, దేశం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని మోదీ అన్నారు.

**NSD**

---------------------------

**PRESIDENT - ADDRESS TO NATION**

ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ పూర్వ సంధ్యన రాష్ట్రపతి నిన్న జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు సగటు ప్రపంచ వృద్ధి రేటు కంటే రెట్టింపు కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆర్థిక అంచనాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్' దేశ ఆర్థిక ప్రగతికి, జాతీయ భద్రతకు

పునాదులను మరింత బలపరిచిందని, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు కొన్నింటిని నిర్ణీత సమయం కంటే ముందే భారత్ సాధించిందని తెలిపారు.

ప్రతి భారతీయుడి అభివృద్ధి, సంక్షేమం వికసిత్ భారత్ నిర్మాణంలోని అసలైన ముఖ్య ఉద్దేశ్యాలని , దేశ మంటే మట్టి కాదోయ్ దేశ మంటే మనుషులోయ్ అనే ప్రసిద్ధ గేయం నిర్వచించిందని రాష్ట్రపతి కవి గురజాడ అప్పారావుని ఉరంకిస్తూ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

**బైట్ – రాష్ట్రపతి**

**NSD**

---------------------------

**INDEPENDENCE DAY - GREETINGS**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలందరికీ ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసి, అంకితభావంతో పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులకు, జాతీయ వీరులకు దేశ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని రాధాకృష్ణన్ అన్నారు. దేశ సరిహద్దులను, సార్వభౌమాధికారాన్ని పరిరక్షించడంలో అచంచలమైన ధైర్యాన్ని ప్రదర్శిస్తున్న సాయుధ బలగాలను ఉపరాష్ట్రపతి అభినందించారు.

దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులను ఈరోజు గుర్తు చేస్తుందని ఓం బిర్లా తన సందేశంలో పేర్కొన్నారు.

అభివృద్ధి చెందిన, సంపదతో కూడిన ఆత్మనిర్భర భారతాన్ని నిర్మించే దిశగా మరింత వేగంగా అడుగులు వేసేలా ప్రతిజ్ఞ చేయాలని అమిత్ షా ప్రజలకు పిలుపునిచ్చారు.

స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల తిరుగులేని ధైర్యాన్ని, త్యాగాన్ని, అత్యున్నత శౌర్యాన్ని గౌరవించడానికి ఈ రోజు ఒక వేదిక అని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

**NSD**

---------------------------

**NTA - ANSWER KEYS**

UGC-NET జూన్ 2026, CSIR-NET, ICAR-అఖిల భారత ప్రవేశ పరీక్ష, Ph.D. కార్యక్రమం కోసం జరిగే అఖిలభారత పోటీ పరీక్షలకు సంబంధించిన తాత్కాలిక ఆన్సర్ కీలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రేపు విడుదల చేయనుంది. ఈ తాత్కాలిక ఆన్సర్ కీలను తమ వెబ్‌సైట్‌లో ప్రచురిస్తామని NTA తెలిపింది. ఈ సందర్భంగా అభ్యర్థులు కేవలం NTA నుండి వచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించింది.

**NSD**

---------------------------

**REV. MANOHAR HAR GHAR TIRANGA**

కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో జరిగిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... హర్ ఘర్ తిరంగ ఉద్యమంలో పాల్గొని, తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. త్రివర్ణ పతాకం కేవలం ఒక జాతీయ చిహ్నం మాత్రమే కాదని, అది మన దేశం  కష్టపడి సాధించుకున్న స్వేచ్ఛ, ఐక్యత, గుర్తింపు, గౌరవం, ప్రజల ఉమ్మడి ఆకాంక్షలకు ప్రతీక అని ఉద్ఘాటించారు.

**NSD**

---------------------------

**RAJESH NAIK**

హాంగ్‌కాంగ్‌లోని ఇండియన్ అసోసియేషన్ నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాంగ్‌కాంగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జాన్ లీ కా-చ్యూ. భారత కాన్సుల్ జనరల్ రాజేష్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాంగ్‌కాంగ్ అభివృద్ధిలో భారతీయ సమాజం పోషిస్తున్న పాత్రను జాన్ లీ కొనియాడారు. 'వికసిత్ భారత్' దిశగా భారత్ సాధిస్తున్న ఆర్థిక, సాంకేతిక పురోగతిని రాజేష్ నాయక్ ప్రస్తావించారు.

**NSD**

---------------------------

**INDEPENDENCE NAGPUR RSS**

నాగ్‌పుర్‌లోని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సరసంఘచాలక్ మోహన్ భగవత్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ మువ్వన్నెల జెండా పొరులకు త్యాగం, కర్తవ్యనిష్ఠ, జ్ఞానాన్ని గుర్తుచేస్తుందన్నారు. 1857 నుంచి 90 ఏళ్లపాటు మన పూర్వీకులు చేసిన త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్యమని, ఆ త్యాగనిరతి మన హృదయాల్లో ఎల్లప్పుడూ సజీవంగా ఉండాలని పేర్కొన్నారు. జాతీయ జెండాలోని కేసరి రంగు త్యాగం, జ్ఞానం, బాధ్యతాయుతమైన కర్తవ్యానికి ప్రతీక అని వివరించారు.

**NSD**

---------------------------

**TRIPURA**

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా అగర్తలాలోని తన అధికారిక నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా' వంటి కార్యక్రమాల ద్వారా ప్రధాని మోదీ ప్రజల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారని కొనియాడారు. ఈ వేడుకలు భావి తరాల్లో దేశభక్తిని పెంపొందించడానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలియజేయడానికి ఎంతో

దోహదపడతాయని పేర్కొంటూ, రాష్ట్ర, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

**NSD**

**--------------------------**

**CRICKET**

భారత్, శ్రీలంక మధ్య రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా మొదటి టెస్ట్ మ్యాచ్ ఈరోజు గాలే ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో కాసేపటి క్రితమే ప్రారంభమైంది. భారత జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఈ టూర్‌కు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. మరోవైపు, శ్రీలంక టెస్ట్ జట్టుకు కెప్టెన్ ధనంజయ డి సిల్వ, వైస్ కెప్టెన్ కమిందు మెండిస్ నాయకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ స్టాండింగ్స్‌లో భారత్ ఐదవ స్థానంలో, శ్రీలంక 6వ స్థానంలో ఉన్నాయి.

**NSD**

**--------------------------**

**SJ MP-I 15-08-2026**

**PM - INDEPENDENCE DAY (1)**

The Nation is celebrating its 80th Independence Day today. Prime Minister Narendra Modi led the Independence Day celebrations from the iconic Red Fort in Delhi. Upon his arrival, for the first time the national song Vande Mataram was rendered at the Red Fort. Thereafter, the Prime Minister hoisted the National Flag, following which national anthem was sung. The hoisting of the National Flag was synchronised with the 21 Gun Salute and flower petals were showered by two Mi-17 helicopters of the Indian Air Force. The celebrations this year also commemorates Yuva Shakti, acknowledging the contribution of young India in building a Viksit Bharat by 2047. Addressing the nation from the ramparts of Red Fort, Prime Minister Modi said that for the first time since Independence, Vande

Mataram is echoing from the Red Fort. He said, in recent days, some parts of the country have witnessed severe floods and landslides, affecting many families. The Prime Minister assured all the affected families that the entire nation stands firmly with them. He said, a nation becomes great when it moves forward on the strength of its resolve and capabilities.

(**Byte - Narendra Modi)**

**DIPENDRA/ANAND/0749**

**SJ MP-I 15-08-2026**

**PM - INDEPENDENCE DAY (2)**

Prime Minister Modi said that over the past twelve years, crores of citizens of the country, with their determination and dedication, made every possible effort to take the country to new heights. He said, due to these efforts, 25 crore people have come out of poverty. He said, India which was once among the Fragile Five economies has now emerged as a major and the fastest-growing economy in the world. Mr Modi said that India has set a big goal, to become a developed nation by 2047.

**(Byte - Narendra Modi)**

Highlighting the achievements made in different sectors, the Prime Minister said, over the past 12 years, defence production has increased nearly four-fold, Khadi and Village Industries production grew by nearly five-fold, electronic manufacturing nearly seven-fold, modern railway coach manufacturing 21-fold, and mobile phone manufacturing increased by 33-fold. He said, internet users increased by nearly four-fold and digital transactions by 100 times. Mr Modi said, the NDA government has worked with equal seriousness towards the welfare and amenities for the common man. He said, the nation has also brought monumental transformations in governance as thousands of compliances were eliminated and hundreds of outdated laws were repealed.

**(Byte - Narendra Modi)**

**<><>DIPENDRA/ANAND/0808**

**SJ MP-I 15-08-2026**

**PM - INDEPENDENCE DAY (3)**

Prime Minister Modi said that India has successfully overcome several unprecedented crises while progressing towards the goal of a developed nation by 2047. He recalled the challenges posed by the COVID-19 pandemic and subsequent conflicts in Ukraine and West Asia. He said, during these crises, several predictions and rumours were spread to create fear among the people about shortages of vaccines, fuel, gas, diesel and fertilizers. Mr. Modi added that India’s well-planned policies, preparations and proactive measures helped the country face these challenges effectively. Prime Minister said the government's approach, guided by the principle of Nagrik Devo Bhava, ensured that arrangements made during the past decade proved effective in times of crisis. He said that today the country has adequate supplies of gas, petrol and urea, and is moving ahead with confidence on the strength of its own capabilities.

**(Byte - Narendra Modi)**

Prime Minister Modi said that many times, a country does not stop because of a lack of resources but stops because of the limitations of its thinking. He said, today, India has to depend on crude oil and and this is also a result of the limitations of thinking. He said, the government has opened up the 99 per cent of offshore areas that were once designated as no-go zones and converted them into go-ahead areas. He said, the government is now actively pursuing exploration beneath the sea and making efforts to discover new reserves.

**(Byte - Narendra Modi)**

**DIPENDRA/ANAND/0817**

**SJ** **MP-I**

**15-08-2026**

**INDEPENDENCE DAY - GREETINGS**

Vice President C P Radhakrishnan has extended his greetings and best wishes to all citizens of the country on the occasion of 80th Independence Day. He said the countrymen bowed in gratitude to the freedom fighters and national heroes whose sacrifice and steadfast commitment for the freedom. He saluted the generations of Indians who have contributed to the nation's progress and strengthened the foundations of the democracy. The Vice President saluted the armed forces for their unwavering courage in safeguarding the nation's borders and sovereignty. He added that India's remarkable journey since

Independence is a testament to the strength of country democracy, the resilience of people and unwavering faith in the ideals enshrined in the Constitution. Mr Radhakrishnan said that as the world's largest democracy, India has demonstrated that diversity can flourish alongside unity, and that democratic institutions can grow stronger through the active participation, dialogue and collective responsibility of its citizens.

Union Home Minister Amit Shah has extended his greetings to contrymen on Independence Day. In a social media post, Mr Shah saluted all the brave freedom fighters who sacrificed their lives for the liberty of the country. He called upon the people to resolve to further accelerate the building of a developed, prosperous and self-reliant India.

Defence Minister Rajnath Singh has also greeted citizens on Independence Day. He said, this day is an occasion to honor the indomitable courage, sacrifice, and supreme valor of the countless freedom fighters who gave their all for India's independence. Mr Singh said that this occasion also marks the collective resolve of 140 crore Indians to build a secure, empowered, prosperous, self-reliant, and developed India.

**<><>DIPENDRA/ANAND/0722**

**SJ** **MP-II**

**15-08-2026**

**CRICKET**

In Cricket, first test of two - match series between India and Sri Lanka to begin today at Galle International Cricket Stadium. The match will start at 10 am IST. The series is part of the ICC World Test Championship 2025-27 cycle. The Indian team is captained by young top-order batter Shubman Gill, with senior batter KL Rahul serving as the vice-captain for the tour. Meanwhile, The Sri Lankan Test squad is led by captain Dhananjaya de Silva and vice-captain Kamindu Mendis, featuring a balanced mix of seasoned players and fresh domestic talent. India are currently fifth in the World Test Championship standings, while Sri Lanka are at sixth.

**NET/0715/HRS**